## పరామర్శ

మంథని రూరల్, అక్టోబర్ 15: పలు బాధిత కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంగళవారం పరామర్శించారు.ఎక్లాస్‌పూర్‌కు చెందిన కటుకు కొమురయ్యపటేల్, గోపాల్‌పూర్‌లో గుంటుకు సత్తయ్య, పుప్పాల మల్లక్క ఇటీవల మరణించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు ఎగోలపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, శంకెసి రవీందర్‌లతో పాటు తదితరులున్నారు.

కమాన్‌పూర్, అక్టోబర్ 15: మండల కేంద్రంలోని గోకుల్‌నగర్‌కు చెందిన బీఆర్‌ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి సాన సురేశ్‌ను మంథని మాజీ ఎమ్మెల్యే, మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధూ మంగళవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ముత్తారం, అక్టోబర్ 15: హరిపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు అడ్డూరి లింగయ్య తల్లి రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. మచ్చుపేటకు చెందిన కోట సతీష్, కోట శ్రీనివాస్, ఖాజీపల్లిలో అబ్బు మధునమ్మ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్య, అత్తె చంద్రమౌళి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్ ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి తీర్మానం

ఓదెల, అక్టోబర్ 15: మండల కేంద్రంలో పోచమ్మ దేవాలయం పునర్నిర్మాణానికి గ్రామస్తులు మంగళవారం సమావేశమయ్యారు. అన్ని కుల సంఘాలతో పాటు వివిధ పార్టీల నాయకులు సమావేశమయ్యారు. గ్రామంలో విరాళాలు సేకరించి ఆలయాన్ని నిర్మించడానికి తీర్మానించారు.

## విద్యుత్ షాక్‌తో గొర్రె మృతి

ముత్తారం, అక్టోబర్ 15: విద్యుత్ షాక్ తగిలి గొర్రె మృతి చెందిన సంఘటన మండలంలోని ఇప్పలపల్లి శివారులో జరిగింది. మంథని మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన మీరాల సతీశ్ మంగళవారం ఇప్పలపల్లి శివారులో గొర్రెలు మేస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర వెళ్లి ఒక్కసారిగా విద్యుత్ శాఖ తగిలి గొర్రె అక్కడిక్కడే మృతి చెందింది. విద్యుత్ అధికారులు పరిహారం ఇప్పించాలని బాధితుడు కోరారు.

## పరామర్శ

జూలపల్లి, అక్టోబర్ 15 : జూలపల్లికి చెందిన కోడూరి రుక్మాంబరమూర్తి (52) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. అతని తండ్రి రిటైర్డ్ కోడూరి రామ్మూర్తి, కుటుంబ సభ్యులను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ మంగళవారం పరామర్శించారు. ఇక్కడ జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, నాయకులు గంగిపెల్లి శ్రీనివాస్, కోడూరి మహేశ్, మల్లెత్తుల కనకయ్య ఉన్నారు.

## షరతులు లేకుండా బోనస్ ఇవ్వాలి

ముత్తారం, అక్టోబర్ 15: షరతులు లేకుండా సన్నవడ్లకు చెల్లించాలని బోనస్ ఇవ్వాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోతుపద్ది కిషన్ రేడ్డి డిమాండ్ చేశారు. ఓడేడ్‌లో మంగళవారం ఆయన మాట్లాడారు. ప్రస్తుతం రైతులు 90 శాతం సన్నవడ్లు సాగు చేశారని తెలిపారు. రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు. రైతు బంధు, రైతు బీమా అమలు చేయాని డిమాండ్ చేశారు.

## యోగా మాస్టర్‌కు అభినందన

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 15: యోగా మాస్టర్ సంపత్‌కుమార్‌ను చిన జీయర్‌స్వామి మంగళవారం అభినందించారని మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ పేర్కొన్నారు. సంపత్‌కుమార్ రచించిన 43వ యోగా గ్రంథాన్ని ప్రశంసినట్లు తెలిపారు.

## రూ. పది నాణేలు చెల్లుబాటు అవుతాయి

ధర్మారం,అక్టోబర్ 15: పది రూపాయల నాణేలు చెల్లుబాటు అవుతాయని ధర్మారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శివ తెలిపారు. రూ. 10 నాణేల చెల్లుబాటుపై బ్యాంకులో మంగళవారం అవగాహన కల్పించారు. ఆర్‌బీఐ రూపొందించిన కరపత్రాలను ఆయన దుకాణ సముదాయాలలో పంపిణీ చేశారు. ఈ నాణేలను బ్యాంకులో కూడా స్వీకరిస్తామని వివరించారు.


BLOCK BUSTER నేడే చూడండి



దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

BLOCK BUSTER నేడే చూడండి



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.00,2.15,6.00,9.15

BLOCKBUSTER HIT.. నేడే చూడండి




సంధ్య 35 - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విజయవంతమైన 3వ వారం




సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.30,3.00,6.30,10.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND




సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.00,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

THE BEST FAMILY ENTERTAINER




సప్తగిరి 70 ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

MYTHRI MOVIE DISTRIBUTORS LLP